సామాజిక సేవకులను గుర్తించడం స్వచ్ఛంద సంస్థల బాధ్యత : ఏనుగు నరసింహారెడ్డి

మరుగునపడిన స్వచ్ఛంద సేవకులను గుర్తించిన విపంచి ఫౌండేషన్

విశ్వంభర, హైదరాబాద్ : హైదరాబాదు లోని రవీంద్ర భారతి లో బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యం తో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది 2026 పురస్కారాల కార్యక్రమాన్ని విపంచి ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్, ముఖ్యఅతిథిగా హాజరై, అవార్డు గ్రహితలకు ఉగాది పురస్కార పత్రం, మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో కృషి చేసిన వారిని గుర్తించి వారికి అవార్డు ఇవ్వడం వలన వారు అధిక ఉత్సాహంగా పనిచేస్తారని వారు అన్నారు. విపంచి ఫౌండేషన్ ద్వారా చేయడం ఎంతో అభినందనీయమని, ఫౌండేష చేస్తున్న పలు సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ సేవలు చేస్తున్న పలు రంగాలకు చెందిన వ్యక్తులను, సంస్థలను గౌరవించడం ఎంతో శుభపరిణామం అని వారు తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన ఉద్దండులను ఒకే వేదికపై చేర్చడం ఫౌండేషన్ కృషి అనిర్వచనం అని వారు పేర్కొన్నారు.

వివిధ రంగాలలో కృషిచేసిన అవార్డు గ్రహీతలు

ఆచార్య ఏ ఏ ఎన్ రాజు జీవన సాఫల్య పురస్కారం, చలపాక ప్రకాష్ సాహిత్యం, తొర్ర రమేష్ పాత్రికేయ రంగం, రాయపోలు అనంతనారాయణ విద్య, దాయం థ్యూన్సీ రాజిరెడ్డి గ్రామీణ గ్రంథాలయం, దేవిన శ్రీనివాస్ కళా రంగం వీరికి ముఖ్య అతిథి ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజీ బాలా చారి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ కళలను తట్టి లేపుతూ, గ్రామాలకు ఉతం ఇస్తున్న విపంచి ఫౌండేషన్ ను వారు కొనియాడారు. "స్టార్ట్ లైబ్రరీ సేవ్ లైబ్రరీ " అనే నినాదంతో గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటు కోసం పరితపిస్తున్న విపంచి ఫౌండేషన్ వారు ప్రశంసించారు.పోలోజు రాజు, వెంకటాచారి, నకిరేకంటి సతీష్, పాండు లు పాటలు పాడి సబికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, కల్లూరి రమేష్, విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు అందోజు నాగభూషణం, కమిటీ సభ్యులు గడ్డం సత్యనారాయణ, నరసింహ చారి, అనుముల అక్షయ, బూరుగు గోపికృష్ణ, కూరెళ్ల ఉపేందర్, అక్షిత, సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ నకు శుభాకాంక్షలు

విశ్వంభర, చిట్యాల : తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంనకు మండల గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ, సుంకేనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు యాకారి లింగస్వామి, ఎలికట్టే గ్రామశాఖ అధ్యక్షులు నాగార్జున యాదగిరి,వెలిమినేడు గ్రామశాఖ అధ్యక్షులు సరకంటి సత్తి రెడ్డి,ఏపూర్ గ్రామశాఖ అధ్యక్షులు పాలెం కృష్ణ,పిట్టంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు మేడి క్రిష్ణయ్య,చిన్నకాపర్తి గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న,అరేగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నాగంపల్లి కిషోర్,పెద్దకాపర్తి గ్రామశాఖ అధ్యక్షులు నిలకంఠం లింగస్వామి,వనిపాకల గ్రామశాఖ అధ్యక్షులు జల యాదయ్య, వటిమర్తి గ్రామశాఖ అధ్యక్షులు మేడి శ్రీను,వెంబయి గ్రామశాఖ అధ్యక్షులు గురిజ మహేష్ గౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

వీరేశంనకు శుభాకాంక్షలు

విశ్వంభర, రామన్నపేట : ప్రభుత్వ విప్ గా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియమితులైన సందర్భంగా సోమవారం రోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వేరేశంను యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్, పూస బాకిషన్, గుత్తా నర్సిరెడ్డి, శంబాల వెంకన్న, ఎర్ర శేఖర్, నీల మహేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ కు ఘనంగా నివాళులు

విశ్వంభర, మహబూబ్ నగర్: భగత్ సింగ్, శుఖదేవ్, రాజ్ గురు 95వ, వర్ధంతి సందర్భంగా వారి అమరత్వాన్ని స్మరించుకుంటూ భగత్ సింగ్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు సభ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టి ఎఫ్ టీ యూ, డి టీ ఎఫ్, టి పి ఎఫ్, పాలమూరు అధ్యయన వేదిక, చైతన్య మహిళా సంఘం, ఇమాన్ కమిటీ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆనాటి భగత్ సింగ్ సామ్రాజ్య వాద దురహంకారం ఏ విధంగా దేశాలను కబళిస్తుందో ప్రస్తుతం పరిస్థితి అదే విధంగా ఉంది అని దేశంలో జరుగుతున్నటువంటి అనేక ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా మనందరం కూడా ఉద్యమించాలని అదే నిజమైన నివాళి అని ప్రముఖులు పేర్కొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

విశ్వంభర, సూర్యాపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని 44వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 44 వార్డులో కౌసర్ మజీద్ ప్రెసిడెంట్ కాజా ఇస్రార్ అహ్మద్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. గత ప్రభుత్వాలు మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మైనార్టీల పక్షపాతి అని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల నేడు ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మన్సూర్, ఖదీర్, సోనీ, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

విశ్వంభర, సూర్యాపేట : జిల్లా ఆర్మ్డ్ డు పోలీస్ విభాగంలో పని చేస్తున్న కానిస్టేబుల్ జూనైద్ ఇటీవల అనారోగ్యం కరాణంగా మరణించాడు. పోలీసు చేయూత పథకం ద్వారా జునైద్ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. కమలాకర్ కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మురళీధర్ రావుకు ఘనస్వాగతం

విశ్వంభర, సదాశివపేట: బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్ రావు ఝరాసంఘంలోని కేతకి సంగమేశ్వరదేవాలయానికి పూజలు చేయడానికి వస్తున్న సందర్భంగా బిజెపి మాజి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ ఆధ్వర్యంలో బిజెపి నేతలతో కలిసి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. సోమవారం సదాశివపేట బైపాస్ రోడ్లో హైద్రాబాద్ నుండి ఝురానంఘం కు వెళుతున్న బిజెపి జాతీయ నాయకుడు మురళీధరరావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింలు, నందు, రాము, నవీన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశ్వంభర, మహేశ్వరం : మండల కేంద్రంలోని మహేశ్వరం ముదిరాజ్ యూత్ ఉపాధ్యక్షుడు సన్నీల శివ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కుమ్మరి రాజు, కృష్ణ, సిద్దు, పాండు, రవి,రాజు, పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూమ్ బాధితుల నిరసన

విశ్వంభర, మహబూబ్ నగర్: పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ బాధితులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఉన్న అమరవీరుల స్తూపం దగ్గర నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. ఖలీల్ మాట్లాడుతూ, దిక్కుమొక్కు లేని పేద ప్రజలను మోసం చేసి డబ్బులు సంపాదించడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ప్రజలు జీర్ణం చేసుకోలేకపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన తమకు న్యాయం చేస్తుందని వారు ఆశలతో ఉన్నారన్నారు. యన్నం శ్రీనివాస్ రెడ్డి గారు చొరవ తీసుకొని బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరగకుంటే చట్టాలపై,ప్రభుత్వ అధికారులపై, ప్రజా ప్రతినిధులపై విశ్వాసాన్ని కోల్పోయి ప్రజలు డబల్ బెడ్ రూమ్లో తాళాలు పగలగొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు తద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ, మహబూబ్నగర్ పట్టణ పేదలకు తాము అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, హైకోర్టు న్యాయమూర్తి గారికి ఉత్తరాలు రాస్తామన్నారు. అన్ని పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులను కలిసి సంఘీభావం కోరుతామన్నారు. సబ్బండ వర్గాల మద్దతుతో డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జి గట్టన్న, ఎండి జలాల్ పాషా, డబల్ బెడ్ రూమ్ బాధితులు మాధవి, శ్రీదేవి, హనీఫా బేగం, షాహిదా బేగం, లలిత, లక్ష్మీదేవి, ఎండి బషీరుద్దీన్, సద్దాం హుస్సేన్, మధులత తదితరులతో పాటు వందలాది సంఖ్యలో డబల్ బెడ్ రూమ్ బాధితులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని 'ఆశా'ల నిరసన

విశ్వంభర, ఇనుగుర్తి: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు మండల కేంద్రం ఇనుగుర్తిలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. దీనికి సీఐటీయూ మద్దతు ప్రకటిస్తూ ఆ యూనియన్ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ పాల్గొని మాట్లాడారు. ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకలా పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేల చొప్పున నెల నెల అకౌంట్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ,సీనియార్టీ ప్రకారం ఆశా వర్కర్లకు ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలన్నారు. 10 లక్షల బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ మేరకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో నిర్ణయం తీసుకోవాలన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు ఎడ్ల స్వరూప, కార్యదర్శి రాధ,రమ, శ్రీలత, లక్ష్మి, జి.రమ, లలిత, మంజుల, సుజాత, కవిత, రజిత, సునీత, బుజ్జి, సునీత, మల్లిక, విజయ ,లలిత, వి.సున, జ్యోతి, ఎం.జ్యోతి, రజిత, ఆశ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట పట్టణంలో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్

విశ్వంభర, సూర్యాపేట : జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి "ఆపరేషన్ రోప్" కార్యక్రమం చేపట్టినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు కూరగాయ మార్కెట్ రోడ్డు లో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

క్యూనెట్ కేసులో 32 మంది నిందితుల అరెస్టు

విశ్వంభర, హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా రూ. కోట్ల మోసం చేస్తున్న క్యూనెట్ కేసులో 32 మందిని సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. మూడు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి.. నిందితులను అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. నిందితుల నుంచి భారీగా ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు, వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు 30 బృందాలుగా విడిపోయి ఆపరేషన్ నిర్వహించినట్లు చెప్పారు.అరెస్టయిన వారిలో ఎక్కువ మంది ఐటీ ఉద్యోగులు కావడం గమనార్హం. ఇప్పటివరకు నమోదైన 4 కేసుల్లో 11 మంది బాధితులకు దాదాపు రూ.75 లక్షల నష్టం జరిగినట్లు గుర్తించామని సజ్జనార్ మీడియాకు తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. మల్టీ లెవల్ మార్కెటింగ్ పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ కోరారు. ఇలాంటి పథకాల్లో చేరడం, ఇతరులను చేర్పించడం చట్టరీత్యా నేరమని, బాధితులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి : ఐఎఫ్టీయూ

విశ్వంభర, విద్యానగర్ : లేబర్ కోడ్స్‌ను పూర్తి స్థాయిలో వెనక్కి తీసుకోవాలఅని ఐఎఫ్టీయూ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాదు విద్యానగర్ లోని సెంట్రల్ లేబర్ రీజినల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం జరిగిన సభలో ఈ డిమాండ్ చేశారు. ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి టీ.శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్, ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఏప్రిల్ ఒకటి నుంచి లేబర్ కోడ్స్ అమలు చేయాలన్న కేంద్ర నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని కోరారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా 44 కార్మిక చట్టాల్లోని కీలక 29 చట్టాలను కలిపి నాలుగు లేబర్ కోడ్స్ రూపొందించి పార్లమెంట్‌లో ఆమోదించుకున్నారని విమర్శించారు.ఈ కోడ్స్ అమల్లోకి వస్తే కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, సమ్మె హక్కు, యూనియన్ ఏర్పాటు హక్కు, చర్చల హక్కు, ఎనిమిది గంటల పని దినం వంటి మౌలిక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. దేశంలో సుమారు 50 కోట్ల కార్మికులకు ఇది తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలు ఈ కోడ్స్ అమలు చేయబోమని ప్రకటించాయని, తెలంగాణ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ విదేశీ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే రూపొందించబడ్డాయని ఆరోపించారు. 93 శాతం అసంఘటిత కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, ఉద్యోగ భద్రత కోల్పోతారని, సంక్షేమ పథకాలు తగ్గిపోతాయని తెలిపారు. యాజమాన్యాలకు అధిక అధికారాలు ఇస్తూ హైర్ అండ్ ఫైర్ విధానానికి చట్టబద్ధత కల్పిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.కృష్ణ, ఎం.శ్రీనివాస్, టీ.శ్రీనివాస్, బి.ప్రదీప్, ఎస్. వెంకటేశ్వర రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. సెంట్రల్ లేబర్ రీజినల్ కార్యాలయం వద్ద నిర్వహించిన మహాధర్నాకు పీఓడబ్ల్యూ, పీడీఎస్యూ ప్రజా సంఘాలు సంఘీభావం ప్రకటించాయి.

రామన్నపేటలో భగత్ సింగ్ వర్ధంతి

విశ్వంభర, రామన్నపేట : సామ్రాజ్యవాదం మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడడమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, స్థానిక నాయకులతో కలిసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత కాలం నుండి సామ్రాజ్యవాదం వివిధ రూపాల్లో పెట్రేగిపోతుందని, బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ లాంటి త్యాగదనలు ప్రాణాలర్పించి దేశాన్ని సాధించి పెట్టారని, అలాంటి వీరుల త్యాగాలు వృధా చేసే విధంగా కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తుందని, దేశ సార్వభౌమత్వాన్ని అమెరికన్ సామ్రాజ్యవాదానికి తాకట్టుపెట్టి చోద్యం చూస్తోంది అన్నారు. రహస్య వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకొని దేశ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసి ధరల పెంపు చేసి సామాన్యులపై భారాన్ని మోపుతోందని అన్నారు. మరోవైపు మత ఉన్మాదంతో దేశ లౌకిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ మనుషుల మధ్య వైషమ్యాలను పెంచి పోషిస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పుట్టల ఉదయ్ కుమార్, శానగొండ రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గురి అంజయ్య, మండల కార్యవర్గ సభ్యుడు కూరెళ్ళ నరసింహచారి, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్, బావండ్లపల్లి బాలరాజు, తోలుపు నూరి శ్రీనివాస్, బొడిగ రజిత, పల్లె సత్యం, మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, శానగొండ వెంకటేశ్వర్లు, కొమ్ము అంజయ్య, బర్ల బాబురావు, అప్పల సురేందర్, తాటిపాముల నవీన్, పాలం అంజయ్య, ఆకిటి శీను, ఆకిటి మల్లేష్, ఎర్రోళ్ల నరసింహ, భావనపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

31న మహావీర్ జయంతోత్సవాలు

విశ్వంభర, బషీర్ బాగ్ : తాను గ్రహించిన శాశ్వత సత్యాన్ని ప్రజలకు బోధించిన జైనమత 24వ తీర్థంకరుడైన వర్ధమాన భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవాలను మార్చ్ 31న సికింద్రాబాద్, ఇంపీరియల్ గార్డెన్స్ లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ మహావీర్ జైన్ సేవ సంఘ్, త్రినగర్, తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు ప్రదీప్ ఖురానా, పరస్ ర్యాంక, కిషోర్ ముతా, మహావీర్ టాటెడ్, జై ప్రకాష్ ముఖాన, విజయ్ సూరన, నేమి ముఖాన, పవన్ పాండియ, సురేష్ బోహ్రా, కైలాష్ మండోత్, ఘేవర్ కొఠారి, దినేష్ జైన్ లు తెలిపారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవల బ్రోచర్ ను వారు విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ భగవాన్ మహావీర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 31 తేదీన ఉదయం తొమ్మిది గంటలకు తాడ్ బాన్ హనుమాన్ దేవాలయం నుండి ఇంపీరియల్ గార్డెన్, సికింద్రాబాద్ వరకు మహావీరుని విగ్రహాన్ని అలంకరించిన రథ యాత్ర, "వర్గోద" వైభవోపేతమైన ఆధ్యాత్మిక ఊరేగింపు ను నిర్వహిస్తున్నట్లు అనంతరం ఉదయం పది గంటలకు ఇంపీరియల్ గార్డెన్ లో ఉత్సాహభరితమైన ధర్మ సభ జరుగుతుందని తెలిపారు. జంట నగరాల నుండే కాకుండా తెలంగాణ రాష్ట్ర నలుమూలలనుండి వేలాదిమంది జైన భక్తులు హాజరైతారని. పూజ్య జైన సన్యాసులు, సన్యాసినులు ధర్మ సభలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు, శాంతి, కరుణ, వినయం, నిస్వార్థత ఆధ్యాత్మిక జాగృతి సందేశంతో జీవించాలనే లక్ష్యంతో ప్రార్థనలు చేస్తారని, భగవాన్ మహావీరుని బోధనలు జైన తత్వశాస్త్రానికి మూల సూత్రాలుగా ఉన్నా అహింస, సత్యం, అస్తేయ, బ్రహ్మచర్యం, అపరిగ్రహం వంటివి బోధిస్తారని వారు తెలిపారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



విశ్వంభర, వికారాబాద్ : జిల్లా కేంద్రంలో పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో విద్యార్థుల హాజరు, డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీశారు.పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా అని ఆరా తీశారు. తప్పనిసరిగా సి.సి కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల బండిల్ సీళ్లు తెరవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉన్నారా పరీక్ష హాల్లోకి సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్లతో వచ్చారా అని కలెక్టర్ పరిశీలన చేశారు.ఎల